ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.05.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో సార్వత్రిక ఎన్నికల ఐదవ విడత, 6వ విడత పోలింగ్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ఉత్తరప్రదేశ్ లోని అమీన్ పూర్ తదితరచోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.
3. ఉత్తరప్రదేశ్ లో ఈరోజు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
4. బీహార్‌లో, సరన్ లోక్‌సభ నియోజకవర్గం ఆర్జేడీ అభ్యర్థి, ఆ పార్టీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమార్తె డాక్టర్ రోహిణి ఆచార్య తన అఫిడవిట్‌లో అనేక వాస్తవాలను దాచిపెట్టారని బిజెపి ఆరోపించింది.

---------

**PM UP RALLIES FINAL**

దేశంలో సార్వత్రిక ఎన్నికల ఐదవ విడత, 6వ విడత పోలింగ్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మైనారిటీల రిజర్వేషన్ల సమస్యపై సీనియర్ బిజెపి నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న మరోసారి కాంగ్రెస్ ను విమర్శించారు. ఉత్తరప్రదేశ్ హమీర్పూర్ జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ... బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకించారని, బాబా సాహెబ్ ఆలోచనలకు విరుద్ధంగా కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లను ఇవ్వాలని చూస్తోందని ప్రధానమంత్రి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లో 5,

6 దశలలో ఎన్నికలు జరగనున్న స్థానాలలో ప్రధానమంత్రి వరుసగా మూడు ర్యాలీలలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాయి బరేలీలోని ఉంచహార్ నియోజకవర్గం సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే మనోజ్ పాండే నిన్న బిజెపి సీనియర్ నేత హోంమంత్రి అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేరారు. కాగా 5వ విడత ఎన్నికలు ఈ నెల 20న 6వ విడత ఎన్నికలు ఈ నెల 25న జరగనున్నాయి.

- ఎస్ ఎస్ డి

**PM-MUMBAI RALLY**

సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు స్థాయిలో సీట్లు గెలుస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. నిన్న ముంబయిలో జరిగిన ఎన్‌డిఎ ర్యాలీలో ప్రసంగిస్తూ, 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చేసేందుకు తాను 24 గంటలూ పని చేస్తున్నానని, సామాన్యుల జీవితాన్ని సులభతరం చేయడమే తన లక్ష్యమని నరేంద్రమోదీ అన్నారు. తమ పిల్లలకు శాంతి భద్రతలు కలగడానికి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అధిక సంఖ్యలో ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ర్యాలీలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా మాట్లాడారు. మహారాష్ట్ర మరో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే, ఎన్డీయే సీనియర్ నేతలు పాల్గొన్నారు.

- **ఎస్ ఎస్ డి**

**RANCHI-SHAH-RALLY**

జార్ఖండ్‌లో కేంద్ర హోం మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా నిన్న రాజధాని రాంచీలో తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా రోడ్‌షోలో పాల్గొన్నారు. రోడ్‌షో చుటియా ప్రాంతం నుండి ప్రారంభమై సరస్వతి శిశు మందిర్ పాఠశాల వరకు సాగింది. ఈ ఎన్నికల్లో అవినీతిపరులు ఓడిపోతారని, నిజాయితీతో కూడిన పారదర్శకమైన ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటారని అమిత్ షా ఈ సందర్భంగా అన్నారు. ఈ రోడ్‌షోలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

- ఎస్ ఎస్ డి

## UP CAMPAIGN

ఉత్తరప్రదేశ్‌లో, వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు, ప్రముఖ ప్రచారకర్తలు ఈరోజు రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రక్షణ మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు బస్తీ, లక్నోలో బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. హోం మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా ఈరోజు అమేథీలో పార్టీ అభ్యర్థి స్మృతి ఇరానీకి మద్దతుగా రోడ్ షోలో పాల్గొంటారు. కాగా బందా, ఝాన్సీలలో ర్యాలీలోనూ, శ్రావస్తి, ఫైజాబాద్, సుల్తాన్‌పూర్, అంబేద్కర్‌నగర్‌లలో జరిగే రాజకీయ సభల లోనూ, బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

\- ఎస్ ఎస్ డి

## BJP ALLEGATION

బీహార్‌లో, సరన్ లోక్‌సభ నియోజకవర్గం ఆర్జేడీ అభ్యర్థి డాక్టర్ రోహిణి ఆచార్య తన అఫిడవిట్‌లో అనేక వాస్తవాలను దాచిపెట్టారని, అయితే రిటర్నింగ్ అధికారి వాటిని పట్టించుకోకుండా నామినేషన్ పత్రాలను అంగీకరించారని బిజెపి ఆరోపించింది. డాక్టర్ ఆచార్య ఆర్జేడీ అధిపతి లాలూ ప్రసాద్ కుమార్తె కాగా ఈ లోక్‌సభ ఎన్నికలలో రాజకీయాల్లోకి ప్రవేశించారు. డాక్టర్ రోహిణి తన పౌరసత్వం, పాస్‌పోర్ట్ , నివాస స్థలానికి సంబంధించిన వాస్తవాలను అఫిడవిట్‌లో పేర్కొనలేదని, ఈ విషయాలను రిటర్నింగ్ అధికారి పట్టించుకోలేదని, నిన్న పాట్నాలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బిజెపి నాయకుడు ఎస్ డి సంజయ్ ఆరోపించారు. శరణ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రాజీవ్ ప్రతాప్ రూడీ కూడా ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆయన అన్నారు. డాక్టర్ రోహిణి ఆచార్య గత ఏడేళ్లుగా విదేశంలో నివసిస్తున్నారు కాబట్టి ఆమె పౌరసత్వంపై స్పష్టత రావాలని సంజయ్ అన్నారు. డాక్టర్ రోహిణి నామినేషన్‌ను సవాల్ చేస్తూ పాట్నా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలయ్యిందని సంజయ్ చెప్పారు.

\- ఎస్ ఎస్ డి

**SC-KEJRIWAL**

ఢిల్లీ ఎక్సయిజ్ కుంభకోణం కేసుతో సంబంధం ఉన్న అక్రమ ద్రవ్య తరలింపు కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ తనను అరెస్ట్ చేయడాన్ని సవాలు చేస్తూ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. న్యాయమూర్తులు సంజీవ్ కన్నా, దీపాంకర్ దత్తులతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛని కూడా న్యాయస్థానం అరవింద్ కేజ్రీవాల్ కు ఇచ్చింది. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, అడిషనల్ సొలిసిటర్ జనరల్ SV రాజు నిన్న తమ వాదనలు వినిపించారు. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిని మార్చి 21వ తేదీన అరెస్టు చేయగా, లోక్సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు సుప్రీంకోర్టు ఆయనకు మే 10 నుంచి జూన్ 1 వరకు ఆపద్ధర్మ బెయిల్ ను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. కాగా వచ్చే నెల 2 న కేజ్రీవాల్ లొంగిపోయి, తిరిగి జైలుకు వెళ్ళాల్సి ఉంటుంది.

- ఎన్ఎస్డి

**WEATHER**

రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఈ నెల 21వ తేదీ వరకు తీవ్ర వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. తూర్పు, మధ్య భారతదేశంలో ఈరోజు వరకు వేసవి తీవ్రత కొనసాగుతుందని ఆ శాఖ తెలిపింది. దక్షిణ భారతదేశంలో ఈ నెల 23వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. తమిళనాడు, పుదుచ్చేరి, కరాయికల్ కేరళ, మహి, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం, రాయలసీమ, కర్ణాటకలో మంగళవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు రోజుల్లో వాయువ్య, తూర్పు భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయని ఆ శాఖ తెలిపింది.

- ఎన్ ఎస్ డి

## ISRAEL-HOSTAGES

గాజాలో ముగ్గురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మృతదేహాలు షానీ లౌక్, అమిత్ బుస్కిలా, ఇట్జాక్ గెలెరెంటర్ అనే వ్యక్తులవని ఇజ్రాయెల్ రక్షణ దళం చెప్పారు. రాత్రిపూట చేపట్టిన చర్యలో మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఫెన్ ఫోర్స్ తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడి చేసినప్పుడు సుమారు 12 వందల మంది మరణించారు. మరో 252 మందిని బందీలుగా పట్టుకున్నారు అని హమాస్ ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

- ఎస్ ఎస్ డి

## I&B SEC - CANNES

ఫ్రాన్స్ లో 77వ కాన్ చలన చిత్రోత్సవంలో భాగంగా 55వ భారత అంతర్జాతీయ చిత్ర వేడుక - IFFI అధికారిక పోస్టర్ను సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు నిన్న ఆవిష్కరించారు. ఈ సంవత్సరం లో భారతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-IFFI నవంబర్ నెలలో గోవాలో జరుగుతుంది. నిన్నటి కార్యక్రమంలో జాజుతో పాటు చిత్రనిర్మాత అశోక్ అమృతరాజ్, రిచి మెహతా, గాయకుడు షాన్, నటుడు రాజ్ పాల్ యాదవ్, సినీ దిగ్గజం బాబి బేదీ తదితరులు పాల్గొన్నారు. కేన్స్ చిత్రోత్సవంలో భారత్ పర్వ్ కు మన దేశం మొదటిసారి ఆతిథ్యం ఇస్తోంది. ఈ కార్యక్రమానికి 250 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యి ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతిని, సినిమాలను ప్రదర్శిస్తున్నారు.

ఎస్ ఎస్ డి

## JAYASHANKER

రాబోయే కాలంలో ప్రముఖ శక్తిగా భారతదేశం అవతరించేందుకు అవసరమైన అన్నిరకాల జాతీయ స్థాయి శక్తిసామర్థ్యాలను మన దేశం అభివృద్ధి చేసుకుంటుందని కొత్తఢిల్లీలో వర్తకుల

సంఘం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ అన్నారు. వ్యాపారపరమైన సానుకూల వాతావరణంతో శక్తిసామర్థ్యాలు, పోటీతత్వాన్ని మన దేశం పెంపొందించుకుంటుందని అన్నారు. మన దేశంలో దృఢమైన వృద్ధి నమోదైందని, బలమైన సంస్కరణలు వచ్చాయని, విప్లవాత్మకంగా పాలన మెరుగుపడిందని, వేగవంతమైన డిజిటైజేషన్ జరిగిందని, ఆర్థిక క్రమశిక్షణ , మౌలిక సదుపాయాల ప్రగతిని భారత్ చూసిందని అన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న ఘర్షణలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం సుస్థిరంగా ఉండడానికి భారత్ కృషి చేస్తుందని డాక్టర్ జైశంకర్ అన్నారు.

- ఎన్ ఎస్ డి

## POLLING PARTIES LIFTED

లద్దాఖ్‌లో, లేహ్ జిల్లాలోని డిప్లింగ్ , జింగ్‌చెన్ అనే రెండు పోలింగ్ స్టేషన్‌ల వద్ద మోహరించిన పోలింగ్ బృందాలను ఎన్నికల సంఘం నిన్న ఉపసంహరించింది. రోడ్డు మార్గంలో అనుసంధానం లేని పోలింగ్ స్టేషన్‌లకు చేరుకోవడానికి పోలింగ్ పార్టీలు , పోలింగ్ సామగ్రిని రవాణా చేయడానికి భారత సైన్యం సహాయంతో నాలుగు రకాల హెలికాప్టర్లు ఏర్పాటు చేశారు. ఏకైక లద్దాఖ్ పార్లమెంటరీ స్థానం దేశంలోనే అతిపెద్ద పార్లమెంటరీ నియోజకవర్గంగా ఉంది. ఈ నియోజకవర్గంలో ఈ నెల 20న ఐదవ విడతలో పోలింగ్ జరుగుతుంది.

- ఎన్ ఎస్ డి

### PM-MUMBAI RALLY

Prime Minister Narendra Modi today expressed confidence of winning a record number of seats in General Elections. While addressing an NDA rally in Mumbai today, Mr. Modi said he is working 24x7 to develop the country by 2047 and his priority is to make life of common man easier. He urged the voters to vote in large numbers for peace, security, and a bright future for their children. Terming Mumbai as the city of dreams, Mr Modi promised to give Mumbai its due. Prime Minister said, many countries that became independent with India went ahead of India but earlier governments did not believe in the powers of Indians. He claimed that if the Congress been dissolved after independence on the advice of Mahatma Gandhi, the country would have been 50 years ahead. He reviewed the development work done by the Union Government in the last

10 years. Before coming to the meeting, Prime Minister Narendra Modi paid homage to Dr. Babasaheb Ambedkar and Swatantraveer Vinayak Damodar Savarkar.

Maharashtra Chief Minister Eknath Shinde boasted that no one had the ability to lead the country except Modi. MNS chief Raj Thackeray demanded that status of a classical language should be given to Marathi. The history of the Maratha Empire should be included in the school curriculum from childhood and an international committee should be appointed to restore the historical glory of Shivaji Maharaj's fort, he added.

Speaking at the rally, Deputy Chief Minister of Maharashtra Devendra Fadnavis criticized Uddhav Thackeray over the scams in the Mumbai civic body. He claimed that the maximum number of industries had come to Maharashtra when he was the chief minister. Maharashtra's another Deputy Chief Minister Ajit Pawar, Union Minister Ramdas Athavale and other senior leaders of NDA were present on the occasion.

**<><><>JEEVAN BHAWASAR/MUMBAI/MAIL/2245 HRS**

**UP CAMPAIGN**

In Uttar Pradesh, senior leaders and star campaigners of different political parties will hold road show and public meetings today A reports :

**[V/C- OM AWASTHI]**

***"Defence Minister and Senior BJP leader Rajnath Singh will address public meetings in Basti and Lucknow today. Home Minister and Senior BJP leader Amit Shah will hold a road show in favour of party candidate Smriti Irani in Amethi today. Mr. Shah will also address political rally in Banda and Jhansi. While, Samajwadi Party Chief Akhilesh Yadav will address a political gathering in Shravasti, Faizabad, Sultanpur and Ambedkarnagar. Congress leader Rahul Gandhi will campaign on Barabanki Loksabha seat. Meanwhile, Bahujan Samaj Party chief Mayawati is scheduled to address public gathering in Basti. Om Awasthi, Akashvani News, Lucknow."***

**OM AWASTHI/LUCKNOW/MAIL/0624 HRS**

**ISRAEL-HOSTAGES**

Israeli forces have recovered the bodies of three hostages from Gaza. Israel Defense Forces (IDF) said that the bodies were those of Shani Louk, Amit Buskila, and Itzhak Gelerenter. The IDF said they had been murdered on 7 October and their remains taken back to Gaza. The Defece Force said that the bodies had been recovered in an operation overnight. Israeli Prime Minister Benjamin Netanyahu called the news heart-breaking. About 1,200 people were killed in an unprecedented attack when Hamas

gunmen burst into Israel. They took 252 others back to Gaza as hostages. According to the Hamas-run health ministry, Israel launched an offensive in Gaza after the 7 October Hamas attacks that has killed more than 35,000 people.

**<><>VARIOUS SOURCES/0345 HRS**

**SC-KEJRIWAL**

The Supreme Court today reserved its verdict on Delhi Chief Minister Arvind Kejriwal's petition challenging his arrest by the Enforcement Directorate (ED) in a money laundering case linked to the alleged excise scam but granted him liberty to move the trial court for regular bail.

A bench of Justices Sanjiv Khanna and Dipankar Datta reserved its judgement after hearing senior advocate Abhishek Singhvi and Additional Solicitor General SV Raju, who appeared for Kejriwal and the Enforcement Directorate, respectively.

The Delhi chief minister was arrested on 21sth March in the money laundering case in which the apex court enlarged him on interim bail from May 10 to June 1 for campaigning in the Lok Sabha elections. It ordered him to surrender on 2nd June and go back to jail.

The matter relates to alleged corruption and money laundering in the formulation and execution of the Delhi government's excise policy for 2021-22, which has now been scrapped.

**I&B SEC - CANNES**

Information and Broadcasting Secretary Sanjay Jaju unveiled the official poster of 55th India International Film Festival, IFFI at the 77th Cannes Film Festival in France. The IFFI will be held in Goa in November this year. Along with Mr Jaju, filmmakers Ashok Amritraj, Richie Mehta, singer Shaan, actor Rajpal Yadav, film veteran Bobby Bedi, among others were also present on the occasion.

For the first time India is hosting a Bharat Parv at the Cannes Film Festival. More than 250 delegates attended the event that showcased Indian culture, cuisine and cinema at the global platform.

**REV. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heat wave to severe heat wave conditions over parts of Rajasthan, Punjab, Haryana and Delhi till 21st of this month. The IMD said, heatwave conditions are also very likely to commence over Eastern and Central parts of the country from tomorrow. Isolated heavy to very heavy rainfall is very

likely to continue over southern parts of India till 23rd of this month.

The weather department said that isolated very heavy rainfall is likely over Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, Coastal Andhra Pradesh, Rayalaseema and Karnataka till Tuesday. According to IMD, there is a possibility of isolated extremely heavy rainfall over Kerala on 20th and 21st of May. In East India, isolated heavy rainfall is very likely to occur over Arunachal Pradesh, Sikkim, Assam, Nagaland, Manipur and Meghalaya till Monday. The maximum temperatures over many parts of Northwest, Central and East India are expected to increase gradually by about 2-4 degrees Celsius for the next 3-4 days.

**BJP ALLEGATION**

In Bihar, BJP has alleged that RJD nominee from Saran Lok Sabha constituency Dr. Rohini Acharya has concealed several facts in her affidavit but the returning officer validated the nomination papers in haste. Dr. Acharya is daughter of RJD Chief Lalu Prasad and making her debut in electoral politics with Lok Sabha elections. Talking to media persons in Patna, BJP leader S D Sanjay today said that the RJD nominee has concealed the facts related to the status of her citizenship, passport and residential status in the affidavit but these matters were overlooked by the returning officer. He said BJP nominee from Saran Rajiv Pratap Rudy had raised the issue but it was ignored by the authorities. Mr. Sanjay said Dr. Rohini Acharya has lived in another country for the past seven years so there should be clarity on her citizenship.

He said a writ petition has been filed in this matter in Patna High Court challenging the nomination of RJD contestant. The BJP leader said a speedy hearing has been requested to the High Court in this regard.

**RANCHI-SHAH-RALLY**

In Jharkhand, Union Home Minister and Senior BJP leader Amit Shah today took part in a roadshow to canvas for his party candidate in capital Ranchi. The roadshow started from Chutiya (चुटिया) locality and concluded at Saraswati Shishu Mandir school.

Huge crowd was witnessed in the roadshow of Mr. Shah who said that people's participation shows that corrupt will be defeated and an honest and transparent government will be elected.

**PM UP RALLIES FINAL**

Prime Minister and senior BJP leader Narendra Modi today attacked again on Congress

on the issue of minority reservation and said that Baba Saheb Bhimrao Ambedkar openly opposed the reservation on the basis of religion and Congress wants to give benefits on the basis of religion which is against the wishes of Babasaheb. He was speaking at a political rally in Hamirpur district of Uttar Pradesh. Prime Minister addressed back to back three rallies in state on the seats where elections will be held in 5th and 6 phase. Earlier, addressing a political rally in Barabanki Prime Minister Modi said that Samajwadi party has taken refuge in Bengal now and the their political alliance is only for vote bank and appeasement. He said that if Congress and Samajwadi Party come to power, they will run buldozer on Ram temple in Ayodhya. In another political rally in Fatehpur district Narendra Modi said that during earlier regimes UP was infamous for crime and corruption but now the state is leading in development.

Meanwhile, in a major development Samajwadi Party MLA from Unchahar constituency in Raebareli Manoj Pandey today joined BJP in the presence of Union Home minister and senior party leader Amit Shah. Later, Mr. Shah also addressed a political gathering in Unchahar and stated that if the I.N.D.I.A. block comes to power, they will lock the Ram temple again.Defence Minister and senior BJP leader Rajnath Singh addressed a gathering in Ballia district, affirming that the BJP is poised to come to power for the third consecutive term. Chief minister of Uttar Pradesh and BJP leader Yogi Adityanath today addressed political rallies in Barabanki, Ayodhya and Balrampur.

**On the other hand, former Congress President Sonia Gandhi today addressed political rally in Raebareli along with the Party candidate and her son Rahul Gandhi and Congress General secretary Priyanka Gandhi Vadra. Sonia Gandhi said that Gandhi family has an emotional connection with the people of Raebareli which is decades old. She said that now Rahul Gandhi will serve the people of the Raebareli like she did for most almost 20 years and appealed people to vote for him. Congress General Secretary Priyanka Gandhi Vadra said that people of the country are fed up with BJP and this time they want change.**

Samajwadi Party Chief Akhilesh Yadav was also present at the rally and claimed that the BJP is going to lose the elections, and Narendra Modi will not become the Prime Minister for the third time. Samajwadi Party Chief Akhilesh Yadav and former Congress President Rahul Gandhi campaigned jointly today in favour of Kishori Lal Sharma, the Congress candidate from Amethi, who is contesting against Smriti Irani. Akhilesh Yadav said that once they will come in power the I.N.D.I.A. block will make law on MSP for the welfare of farmers. Bahujan Samaj Party Supremo supremo Mayawati addressed a political gathering in Pratapgarh district today and attacked on BJP and Congress. She said that both the parties are indulged in corruption.

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1927 HRS**